Follow: @ANNTELUGU
ANN తెలుగు
REGISTERED NUMBER APTEL/2014/58382
01-01-2026
# మహా పత్రిక
తిరుపతి, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 8 పేజీలు-04 వెల-రూ.6
PUBLISHED FROM TIRUPATI | HYDERABAD గురువారం WWW.EPAPER.MAHAADAILY.COM

# హ్యాపీ న్యూ ఇయర్

## న్యూజిలాండ్ లో మొదలై కేక పెట్టిన సంబరాలు

### హైదరాబాద్, విజయవాడలోనూ ధూంధాం సెలబ్రేషన్స్

**మహా :** 2026 సంవత్సరం వచ్చేసింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ వరల్డ్ వైడ్ గా ధూంధాంగా జరుగుతున్నాయి. న్యూజిలాండ్ దేశం మొట్టమొదటగా న్యూ ఇయర్ కు గ్రాండ్ వెల్ కం చెప్పింది. 2026 సంవత్సరం.. అర్ధరాత్రి 12 గంటలకు సంబరాన్ని అంటే సంబరాలతో న్యూజిలాండ్ జనం గ్రాండ్ సెలబ్రేషన్స్ చేశారు. ఆక్లాండ్ లోని స్కై టవర్ దగ్గర అబ్బురపరిచే బాణాసంచా వెలుగులు జనాన్ని మైమరిపించాయి. ఈ స్కై టవర్ దగ్గర వాటర్ ఫ్రంట్ పార్టీలు, లైట్ షోలు ఆకట్టుకున్నాయి. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ న్యూజిలాండ్ వాసులు కేకలు, అరుపులతో స్కై టవర్ ఏరియా మార్మోగింది.

మిగతా 2లో



టాప్ న్యూస్

ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి
## న్యూ ఇయర్ విషెస్
- తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ముందుకు

02



రాష్ట్ర ప్రజలకు
## కేసీఆర్ శుభాకాంక్షలు
- నూతన సంవత్సరంలో రెట్టించిన పట్టుదలతో బీఆర్ఎస్

02



తెలంగాణ ఉద్యోగులకు
## గుడ్‌న్యూస్
- పెండింగ్ బిల్లులు విడుదల
- రూ.713 కోట్ల విడుదల భట్టి ఆదేశాలు

02









# తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

## పెండింగ్ బిల్లులు విడుదల

### రూ.713 కోట్ల విడుదలకు భట్టి ఆదేశాలు

**హైదరాబాద్, మహా :** ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. పెండింగ్ బిల్లుల్లో డిసెంబర్‌కు సంబంధించి రూ.713 కోట్లు బుధవారం విడుదల చేసింది. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల రూ.700 కోట్ల చొప్పు రిలీజ్ చేస్తామని గతంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిసెంబర్ నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత కొన్నేళ్లుగా ఉద్యోగుల గ్రాట్యుటీ, సరెండర్ లీవ్‌లు, జీపీఎఫ్, అడ్వాన్స్‌లకు సంబంధించి పెండింగ్ బిల్లులు పేరుకుపోయాయి. ఇవి దాదాపు రూ.10 వేల కోట్లకు చేరాయి. ఈ క్రమంలోనే ఉద్యోగ సంఘాలు జూన్‌లో ఆందోళనకు సిద్ధమయ్యాయి. దీంతో ప్రతినెలా రూ.700 కోట్ల చొప్పున రిలీజ్ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. మొదటిసారిగా జూన్ నెలాఖరులో రూ.183 కోట్లు రిలీజ్ చేసింది. అనంతరం ఆగస్టు నుంచి రూ.700 కోట్ల చొప్పున రిలీజ్ చేస్తూ వస్తోంది.

# రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు

## నూతన సంవత్సరంలో రెట్టించిన పట్టుదలతో బీఆర్ఎస్

**హైదరాబాద్, మహా:** నూతన సంవత్సరంలో, వ్యవసాయ, సాగునీటి రంగాలు గాడినపడి..అభివృద్ధి చెందాలని, తెలంగాణ రైతాంగం,మహిళలు, సకల జనులు, సుఖసంతోషాలతో జీవించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకు చిత్తశుద్ధితో, రాజీలేని పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ, నూతన సంవత్సరంలో రెట్టించిన పట్టుదలతో తమకు ప్రజలు అప్పగించిన బాధ్యతను నిర్వహిస్తుందని కేసీఆర్ తెలిపారు.

### కేసీఆర్ కు ఉపనేతల థ్యాంక్స్

శాసన సభలో, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా అవకాశం కల్పించిన సందర్భంగా ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. , ఎమ్మెల్సీలు ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉపనేతలుగా ఛాన్స్ ఇచ్చినందుకు థ్యాంక్స్ చెప్పారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ కూడా కలిశారు.

# హ్యాపీ న్యూ ఇయర్

(మొదటిపేజీ తరువాయి)

స్కై టవర్ దగ్గర కొత్త సంవత్సర వేడుకలు చూడటానికి లక్షల మంది జనం తరలివచ్చారు. ఇండియన్ టైం ప్రకారం బుధవారం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకే అక్కడ.. కొత్త సంవత్సరం ప్రారంభం అయ్యింది. ప్రపంచంలోనే కొత్త ఏడాది ఆక్లాండ్ సిటీలోనే మొదలవుతుంది.

### హైదరాబాద్ లో ధూంధాం

హైదరాబాద్‌లో కొత్త సంవత్సరం 2026 సెలబ్రేషన్ ప్రారంభమైంది. నగర ప్రజలు పలు ప్రాంతాల్లో కుటుంబాలతో, స్నేహితులతో కలిసి పార్టీలు చేసుకుంటున్నారు. బార్లుపబ్‌లు ప్రత్యేక ఈవెంట్స్‌తో నిండిపోయాయి.

### విజయవాడలోనూ

విజయవాడలో న్యూఇయర్ సెలబ్రేషన్స్ ఎన్నడూలేని రీతిలో జరిగాయి. కొత్త సంవత్సరానికి గ్రాండ్‌గా విజయవాడ ప్రజలు వెల్ కమ్ చెప్పారు. న్యూఇయర్ సందర్భంగా నగర వ్యాప్తంగా వివిధ రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ వేదికగా భారీ ఇండోర్ కాన్సర్ట్ నిర్వహించారు. అలాగే విజయవాడ పోరంకి మురళీ రిసార్ట్‌స్‌లో మెగా సెలబ్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. అనేకమంది సెలబ్రిటీస్, ఆర్టిస్ట్‌లు ఈ ప్రోగ్రామ్స్‌కు హాజరయ్యారు.

# ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి న్యూ ఇయర్ విషెస్

## తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ముందుకు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ఈ ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులతో పాటు మహిళలు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం తాము ఆశించిన ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, ప్రజలందరూ ఆనందంతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

### జానారెడ్డిని కలిసిన సీఎం రేవంత్

ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆయన నివాసంలో పరామర్శించారు.

# పట్నం పోరుకు సై

## ఈ నెలాఖరులోనే నోటిఫికేషన్.. ఫిబ్రవరి 15 కల్లా పూర్తిచేసే ప్లాన్

### ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారయంత్రాగం




**(హైదరాబాద్ - మహా)**

పంచాయతీ ఎన్నికల్లో సూపర్ డూపర్ విక్టరీ కొట్టిన కాంగ్రెస్ సర్కార్ మున్సిపల్ పోరుకు సై అంటోంది. స్కూళ్లకు పరీక్షల సీజన్ మొదలయ్యేలోపే అంటే ఫిబ్రవరి రెండోవారం నాటికి ఎన్నికలు పూర్తయ్యేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. జనవరి చివరికల్లా అన్నివిధాలుగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు సూచించినట్లు తెలుస్తోంది. ఆదిశగా ఏర్పాట్లు చకచక సాగుతున్నాయి. రాష్ట్రంలోని 117 మునిసిపాలిటీలు, ఆరు కార్పోరేషన్లలో ఎన్నికల ప్రక్రియ మొదలైంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఓటర్ జాబితా సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 30వ తేదీ నుంచి 2026 జనవరి 10వ తేదీ వరకు ఓటరు జాబితా తయారీకి ఎస్ఈసీ కసరత్తు చేయనుంది. 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల (నిజామాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, కరీంనగర్, కొత్తగూడెం, రామగుండం)లో ఓటర్ జాబితా తయారీ ప్రక్రియ మొదలైంది. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి పట్టణ స్థానిక సంస్థలకు దాదాపు రూ.700 కోట్ల నిధులు రావాల్సి ఉంది. వీటిని సాధించుకోవాలంటే వచ్చే మార్చిలోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ ఏడాది జనవరి చివర్లో పాలకవర్గాల గడువు ముగిసింది. అప్పటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో మున్సిపాలిటీలు కొనసాగుతున్నాయి. వచ్చే ఫిబ్రవరితో జీహెచ్ఎంసీ పాలకవర్గం, వచ్చే మే నెలతో వరంగల్, ఖమ్మం, సిద్దిపేట, అచ్చంపేట, జడ్చర్ల, కొత్తూరు, నకిరేకల్‌లాంటి పాలకవర్గాల గడువు ముగియనుంది. జీహెచ్ఎంసితో కలిపి వీటిని నిర్వహించే అవకాశాలున్నాయి.

### ముఖ్యమంత్రి వ్యూహం

పంచాయతీ పోరులో కాంగ్రెస్ దుమ్మురేపింది. అంచనాలకు మించి ఫలితాలను సాధించి గ్రాండ్ విక్టరీ కొట్టింది. పల్లెపల్లెనా మూడురంగుల జెండా ఎగిరింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ హవా బలంగా వీస్తోందని, ప్రభుత్వ ప్రజాపాలన ప్రజలను మెప్పించిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తించారు. అందుకే ఇదే జోష్ లో పట్నం పోరును కూడా కంప్లీట్ చేయాలని ఆయన భావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలకు ఏమాత్రం తీసిపోకుండా మున్సిపల్ పోరులోనూ హిట్ కొట్టేందుకు రెడీ అయ్యారు. సాధ్యమైనంత త్వరగా పట్టణ స్థానికసంస్థల ఎన్నికలను పూర్తి చేయాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా స్కూళ్లకు పరీక్షల సీజన్ మొదలయ్యేలోపే అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఈ ఎన్నికలు పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. జనవరి మూడోవారం నాటికి అన్ని విధాలుగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సూచించినట్లు తెలుస్తోంది. దాంతో అధికారులు సంబంధిత ఏర్పాట్లు మొదలుపెట్టారు. నూతనంగా ఏర్పడిన వాటితో కలిసి ప్రస్తుతం రాష్ట్రంలో జీహెచ్ఎంసీతో కలిపి 8 కార్పొరేషన్లు, 125 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఫిబ్రవరితో గడువు ముగిసిపోనున్న జీహెచ్ఎంసీతో కలిపి మిగతా అన్ని పట్టణ స్థానిక సంస్థలన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఆదిశగానూ సంప్రదింపులు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. జీహెచ్ఎంసిని మూడు భాగాలుగా చేసి మరో సమయంలో ఎన్నికలు జరపాలనుకుంటే ఫిబ్రవరిలో పంచాయతీ పోరు జరిగే అవకాశాలున్నాయి.

### నిధుల వరద

పట్నం పోరును పరిగణన లోకి తీసుకుని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే నిధుల వరదను పారిస్తున్నారు. అభివృద్ధి విషయంలో నో కాంప్రమైజ్ అంటున్నారాయన. ఆదిశగానే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పట్టణ స్థానిక సంస్థల్లో అభివృద్ధి పనులను సర్కారు చేపట్టింది. దీనికోసం ఏకంగా రూ.2,780 కోట్లు విడుదల చేసింది. జీహెచ్ఎంసీ మినహా మిగతా అన్ని పట్టణస్థానిక సంస్థలకు వీటిని విడుదల చేశారు. ఈ నిధుల ద్వారా 2,432 పనులు చేపట్టనున్నారు. ఇవేకాకుండా కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీకి రూ.15 కోట్లు, శివార్లలోని గ్రామ పంచాయతీలను విలీనం చేసుకున్న మున్సిపాలిటీలకు రూ.20 కోట్లు, కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్లకు రూ.30 కోట్ల చొప్పున అదనంగా మంజూరు చేయడం గమనార్హం. నిధులు విడుదల చేయడంతో పట్నాలు అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన రాష్ట్ర వాటా నిధులు రప్పించేందుకు కూడా అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఒకేసారి పెద్దఎత్తున నిధులు మంజూరు కావడంతో రాష్ట్రంలోని పట్టణస్థానిక సంస్థల్లో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ పనులు చకచక సాగుతున్నాయి. అభివృద్ధి జనం కళ్ల ముందు స్పష్టంగా కనిపిస్తోంది. ఆ స్థాయిలో పనులు ఊపందుకున్నాయి. జనవరి చివరి నాటికి ఈ పనులన్నీ కొలిక్కి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.

# మూడు కార్పొరేషన్‌లుగా హైదరాబాద్

- బల్దియా విభజన కసరత్తు పూర్తి
- మారిపోతున్న భాగ్యనగర చిత్రం
- జనవరి 2న రానున్న స్పష్టత

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ మహానగర పాలనలో సరికొత్త అధ్యాయం మొదలు కాబోతోంది. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న నగరాన్ని దృష్టిలో ఉంచుకుని పౌర సేవలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించేందుకు రంగం సిద్ధం చేసింది. ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించిన 2071 చదరపు కిలోమీటర్ల కోర్ అర్బన్ రీజియన్ ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. జనవరి 2న జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై అధికారిక స్పష్టత రానుంది. ప్రభుత్వ నివేదిక ప్రకారం.. ప్రస్తుతం ఉన్న జీహెచ్ఎంసీ స్థానంలో హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి అనే మూడు కొత్త కార్పొరేషన్లు కొలువుదీరనున్నాయి. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నగర గుండెకాయ వంటి ప్రాంతాలను కలిగి ఉండనుంది. సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట నుంచి శంషాబాద్ వరకు విస్తరించి మొత్తం 150 డివిజన్లతో ఏర్పాటు కానుంది. పాతబస్తీ, సెంట్రల్ హైదరాబాద్‌లోని కీలక ప్రాంతాలన్నీ దీని పరిధిలోకి వస్తాయి. ఐటీ హబ్‌గా పేరుగాంచిన పశ్చిమ హైదరాబాద్ ప్రాంతమంతా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తుంది. నార్సింగి నుంచి శామీర్‌పేట జీనోమ్ వ్యాలీ వరకు 74 డివిజన్లతో ఇది ఏర్పాటు కానుంది. ఉత్తర, తూర్పు హైదరాబాద్‌ను కలుపుతూ కీసర నుంచి పెద్ద అంబర్‌పేట వరకు 76 డివిజన్లతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడనుంది. కొత్తగా ఏర్పడే సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల కోసం ప్రభుత్వం 10 ఎకరాల చొప్పున కేటాయించి అత్యాధునిక భవనాలను నిర్మించనుంది.

**ఏ కార్పొరేషన్ పరిధిలోకి ఏ ప్రాంతాలు?**

హైదరాబాద్ కార్పొరేషన్: చార్మినార్, ఫలక్‌నుమా, కోఠి, అబిడ్స్, నాంపల్లి, ఖైరతాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్, శంషాబాద్, బడంగ్‌పేట వంటి ప్రాంతాల్లోని డివిజన్లు ఈ కార్పొరేషన్ పరిధిలోకి రానున్నాయి సైబరాబాద్ కార్పొరేషన్: మియాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, మణికొండ, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, జీనోమ్ వ్యాలీ ప్రాంతాల్లోని డివిజన్లు ఈ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. మల్కాజిగిరి కార్పొరేషన్: మల్కాజిగిరి, అల్వాల్, ఉప్పల్, నాగోల్, కాప్రా, ఈసీఐఎల్, ఘట్‌కేసర్, కీసర, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లోని డివిజన్లు ఈ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. ఫిబ్రవరి లేదా మార్చి నెలల్లో దీనికి సంబంధించిన తుది నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఆ తర్వాత డివిజన్ల పేర్లపై కూడా స్పష్టత రానుంది.

**కొత్త కమిషనర్ల నియామకం**

కార్పొరేషన్ల ఏర్పాటుకు ముందే పాలనను పట్టాలెక్కించేందుకు ప్రభుత్వం ఐఏఎస్ అధికారులను అదనపు కమిషనర్లుగా నియమించింది. సైబరాబాద్ పరిధిలోని జోన్లకు జి.సృజనను, మల్కాజిగిరి పరిధిలోని జోన్లకు టి.వినయ్ కృష్ణారెడ్డిని నియమించారు. కార్పొరేషన్లు అధికారికంగా రూపుదాల్చాక వీరే కమిషనర్లుగా బాధ్యతలు చేపడతారు. హైదరాబాద్ కార్పొరేషన్ కమిషనర్‌గా ప్రస్తుత జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కొనసాగుతారు. మరోవైపు.. 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ నిర్మాణం కోసం ప్రభుత్వం 30 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.



# ఐఎఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్

## పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** సిటీలోని బేగంపేట్ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్ లో 2026 నూతన సంవత్సర వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు , పలువురు సీనియర్ ఐఎఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం పలువురు అధికారులను అప్యాయంగా పలుకరించారు.

# మాజీ ముఖ్యమంత్రికి అయ్యప్ప ప్రసాదం...

## అందించిన టిఆర్ఎస్వి కార్యదర్శి రాజ్ కుమార్



**రంగారెడ్డి జిల్లా మహా:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాజ్ కుమార్ అయ్యప్ప ప్రసాదం అందించారు. గత నెలలో అయ్యప్ప మాల ధరించిన రాజ్ కుమార్, నియమ ఇష్టాలతో భక్తిశ్రద్ధలతో 41 రోజుల పాటు దీక్ష చేపట్టిన సందర్భంలో, కేరళలో కొలువుదీరిన అయ్యప్ప దర్శనం కోసం వెళ్లిన ఆయన, ఐదు రోజుల క్రితం శబరిమల దర్శనం చేసుకున్న ఆయన తిరిగి స్వగ్రామం చేరుకున్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును, బుధవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన, టిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి రాజ్ కుమార్, శబరిమల శ్రీశ్రీ అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేశారు.



# పరకాల మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా దుగ్యాల రాజేశ్వర్ రావు

**పరకాల, మహా:** హన్మకొండ జిల్లా పరకాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ దుగ్యాల రాజేశ్వరరావు ను ఏకగ్రీవంగా అన్ని గ్రామాల సర్పంచ్ లు ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మండల సర్పంచ్ ల ఫోరం బాధ్యతలను అప్పగించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామాల అభివృద్ధికి వినియోగించేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్‌లకు ఎటువంటి సమస్యలు వచ్చినా ముందుండి పోరాడతానని హామీ ఇచ్చారు. మండల సర్పంచ్‌ల ఫోరం బాధ్యతలను అప్పగించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు సర్పంచుల హక్కులకై సర్పంచుల సమస్యలపై మీ ముందుండి మీ నాయకునిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేసుకుంటూ మీ అందరికీ ధన్యవాదములు తెలిపారు

# 2025లో 199 అవినీతి కేసులు నమోదు

## 273 మంది నిందితులను అరెస్టు చేసిన ఏసీబీ

### అవినీతి ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్ సిస్టమ్‌ను ప్రారంభించిన ఏసీబీ

**హైదరాబాద్, మహా :** 2025 సంవత్సరంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) 199 కేసులు నమోదు చేసి, 273 మంది నిందితులను అరెస్టు చేసినట్లు ఇయర్ రౌండ్ అప్‌లో తెలిపింది. మొత్తం కేసుల్లో 157 ట్రాప్ కేసులు, వీటిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై ఆదాయానికి మించిన ఆస్తులకు సంబంధించిన 15 కేసులు, నేరపూరిత దుష్ప్రవర్తనకు సంబంధించిన 26 ఇతర కేసులు కూడా ఏసీబీ నమోదు చేసింది, వీటిలో 34 మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ సంవత్సరంలో అవినీతి ఆరోపణలపై ఏసీబీ 26 సాధారణ విచారణలు నిర్వహించింది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీఏ చెక్ పోస్టులు, సంక్షేమ హాస్టళ్లతో సహా వివిధ కార్యాలయాలలో 54 ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ప్రభుత్వం నుండి ప్రాసిక్యూషన్ కోసం 115 అనుమతి ఉత్తర్వులను పొందింది. తదనుగుణంగా ఛార్జ్ షీట్లను దాఖలు చేసింది. 2025లో నమోదైన 157 ట్రాప్ కేసుల్లో ఏసీబీ మొత్తం రూ.57.17 లక్షలను స్వాధీనం చేసుకుంది. అందులో రూ.35.89 లక్షలు ఫిర్యాదుదారులకు తిరిగి చెల్లించారు. 15 ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో రూ.96.13 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి. నివారణ, సామర్థ్య నిర్మాణ చర్యలలో భాగంగా ఏసీబీ సిబ్బందికి శిక్షణ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. 73 మంది అధికారులకు ప్రాథమిక ఇండక్షన్ శిక్షణను అందించారు, అలాగే నిఘా పద్ధతులు, ఆర్థిక దర్యాప్తు, డిజిటల్ లావాదేవీల ట్రాకింగ్, బినామి ఆస్తుల చట్టం, ట్రాప్ అండ్ డీఏ కేసుల చట్టపరమైన అంశాలలో ప్రత్యేక శిక్షణను అందించారు. డిసెంబర్ నెల ప్రారంభంలో ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా ఆధ్వర్యంలో అవినీతి నిరోధక వారోత్సవాలు (డిసెంబర్ 3 నుంచి 9, 2025) నిర్వహించారు. పౌరులు, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలోని వారు, మధ్యవర్తులు లేకుండా త్వరగా, సురక్షితంగా ఫిర్యాదులను నమోదు చేసుకోవడానికి వీలుగా క్యూఆర్ కోడ్ ఆధారిత ఫిర్యాదు వ్యవస్థను ప్రారంభించారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, బహుమతులను కూడా అందించింది. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ (9440446106) లేదా ఏసీబీ తెలంగాణ అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ పేర్కొంది.



# ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

## ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్!

**పరకాల మహా:** ప్రజలు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి యుండి చట్టాల పట్ల గౌరవంతో సోదరా భావాన్ని పెంపొందించుకోవాలని తహశీల్దార్ జగన్మోహన్ రెడ్డి,సిఐ సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని కామారం గ్రామంలో సర్పంచ్ తోట వరలక్ష్మి కుమార్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ దళితుల పట్ల అంటరానితనాన్ని ప్రదర్శించడం నేరమని, దళితులు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని ఎస్సీ,ఎస్టీ నిధులు దారి మళ్లకుండా, దళితవాడలోనే అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

# ఎవరి ప్రయోజనాల కోసం రోడ్డు నిర్మాణం?

- పేద ప్రజల ఇండ్ల ను కూల్చివేయడం వెనకాల నాయకుల ప్రయోజనాలు ఏంటి ?
- మా గూడు కోసం గోడు వినిపించడం లేదా?
- కోర్టు స్టే ఉన్న రోడ్డు నిర్మాణం ఎలా చేపడతారు
- రోడ్డు పనులు చేపడితే నాయకుల ఇండ్లు ముట్టడిస్తాం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** అధిబట్ల గ్రామంలో రోడ్డు నిర్మాణం చేపడితే పెద్ద ఎత్తున నాయకుల ఇండ్లను ముట్టడిస్తాం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రామచంద్రయ్య విగ్రహం నుండి ఔటర్ వరకు ఇండ్ల మధ్య నుంచి 120 ఫీట్ల రోడ్ వెడల్పు చేపట్టాలని ప్రభుత్వం గతంలో శిలాఫలకం వేయడం జరిగింది. దీని వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు ఏ నాయకుల కోసం ఎవరికోసం ఎవరి స్వలాభం కోసం గ్రామం మధ్యలో 120 ఫీట్లు రోడ్ నిర్మాణం చేపడుతున్నారని ప్రశ్నించారు. రోడ్ కు ఇరు వైపులా గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న ఇండ్ల పరిస్థితి ఏమిటి అని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. రాజకీయ నాయకులు సొంత లాభం కోసం కమీషన్ల కోసం గ్రామస్తుల బాగోగులు పట్టించుకోకుండా తన ఇష్టం వచ్చినట్లు రోడ్ నిర్మాణంలో తలదుర్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులకు వారి భూములు, ప్లాట్స్ ధరలు పెరిగి రియల్ ఎస్టేట్ పెరుగుతుందని, రోడ్ వెడల్పు చేయాలని అధికారులకు వెనుక నుండి కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్నారని పల్లె శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. ఏది ఏమైనా మాకు కోర్ట్ స్టే ఉంది ఊరిలో నుండి రోడ్ తీసే ప్రసక్తే లేదని శ్రీనివాస్ గౌడ్ ఇండ్ల యజమానులకు అభయమిచ్చారు.. రోడ్డు నిర్మాణం పై కోర్ట్ స్టే ఉన్నందున రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కూల్చివేయాలని చూస్తే కబర్దార్ అని హెచ్చరించారు.

# ఇబ్రహీంపట్నంలో యదేచ్చగా మట్టి తవ్వకాలు..



## ప్రభుత్వ ఆదాయానికి గండి

### చోద్యం చూస్తున్న మైనింగ్ జిల్లా అధికారులు..?

### లక్షల్లో సంపాదిస్తున్న అక్రమార్కులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జిల్లాలో యదేచ్చగా మట్టి తవ్వకాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తనట్టుగా జిల్లా మైనింగ్ అధికారుల వ్యవహార తీరుపై పలువురు మండిపడుతున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల సరిహద్దు, సీతారాంపేట్ , జనహర్షలో మట్టి మాఫియా అక్రమార్కులు యదేచ్చగా మట్టి తవ్వకాలు జరుపుతూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. ఏలాంటి మైనింగ్ అనుమతులు లేకుండా రాత్రి పగలు మట్టి తవ్వకాలు జరుపుతున్నా, అధికారులు స్పందించకపోవడం, అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అసలు మైనింగ్ శాఖ ఉందా అనే ప్రశ్న ప్రజలలో ఉత్పన్నమవుతుంది. ఉంటే ఇంత జరుగుతున్న చర్యలు తీసుకోకపోవడంలా అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా మైనింగ్ అధికారి దృష్టిసారించి అక్రమాలపై అడ్డుకట్ట వేయాలని పలువురు తెలిపారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ నామినేషన్ల ప్రక్రియ పూర్తి

## 200కు పైగా దరఖాస్తులు

**హైదరాబాద్ సిటీ, మహా :** తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారంతో విజయవంతంగా పూర్తయ్యింది. 200 మందికి పైగా వివిధ పదవులకు దరఖాస్తులు చేశారు. ఇందులో యువ, సీనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, 30 శాతం మహిళా రిజర్వేషన్ కారణంగా మహిళా న్యాయవాదులు కూడా ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణ బార్ కౌన్సిల్‌కు సంబంధించిన న్యాయవాదులు జితేందర్ రెడ్డి , జే. లక్ష్మణ్ , పి. రవీందర్ తదితరులు నామినేషన్లు వేసిన వారిలో ఉన్నారు. న్యాయవృత్తిలో ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే విధంగా నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించబడిందని, బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల దశ పూర్తి కావడంతో తదుపరి ఎన్నికల ప్రక్రియ జరగనుంది.

# ఐబొమ్మ రవిది తెలివే తెలివి

## పన్ను ఎగ్గొట్టేందుకు సోదరికి రూ. లక్షల్లో డబ్బు పంపిన రవి

పోర్జరీ ద్వారా రవి ఆర్జించింది. రూ. 13.40 కోట్లు
పోలీసులు రికవరీ చేసింది రూ. 3 కోట్లు
పోలీసు కస్టడీ రిపోర్టులో ఆసక్తికర అంశాలు

**హైదరాబాద్, మహా :** ఐబొమ్మ రవి పైరసీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పైరసీ సినిమాల ద్వారా రవి రూ. 13.40 కోట్లు ఆర్జించినట్లు తెలిసింది. ట్యాక్స్ ఎగ్గొట్టేందుకు అందులో రూ. 90 లక్షలు తన సోదరికి పంపినట్లు పోలీసులు గుర్తించారు. కాగా, కస్టడీలో విచారణకు ఐబొమ్మ రవి పూర్తిగా సహకరించలేదని తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో విచారణ అధికారులపైకే గుడ్లు ఉరిమి చూసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. తనపై ఉన్న కేసులన్నీ తప్పుడివేనని రవి వాదించాడు. తెలుగు రాష్ట్రాల్లో ఐబొమ్మ రవి కేసు సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఐబొమ్మ, బప్పం వంటి పైరసీ వెబ్‌సైట్లు సృష్టించిన కేసులో ప్రధాన నిందితుడు ఇమంది రవి కస్టడీ డిసెంబర్ 29తో ముగిసింది. అనంతరం అతడిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా రవి కస్టడీ రిపోర్టును పోలీసులు కోర్టుకు సమర్పించారు. అయితే ఆ నివేదికలో సంచలన విషయాలు బయటపడ్డాయి. 12 రోజుల కస్టడీలో రవి కేసులో కీలక అంశాలు బయటపెట్టారు పోలీసులు. సినిమాలను రెండు రకాలుగా కొనుగోలు చేసినట్లు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. రెండింటికీ వేరు వేరుగా ధర చెల్లించినట్లు సమాచారం. క్యామ్ కార్డర్ ప్రింట్‌కు ఒక ధర.. హెచ్‌డీ ప్రింట్‌కు మరో ధర చెల్లించినట్లు తెలిపారు. ఒక్కో క్యామ్ కార్డర్ ప్రింట్ సినిమాకు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించినట్లు తెలిపారు. కాగా, పైరసీ సినిమాల ద్వారా రవి బ్యాంకు ఖాతాలకు రూ. 13.40 కోట్లు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఇందులో దాదాపు రూ. 3 కోట్లు మాత్రమే పోలీసులు ఫ్రీజ్ చేయగలిగారు.

**సోదరికి డబ్బులు పంపిణీ**

కాగా, రూ. 13.40 కోట్లలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ ద్వారా రవికి రూ. 1.58 కోట్లు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ డబ్బులో దాదాపు రూ. 90 లక్షలు తన సోదరి చంద్రికకు పంపించాడని చెప్పారు. అయితే నగదు లావాదేవీలన్నీ డాలర్ల రూపంలోనే జరిగినట్లు తెలుస్తోంది. అయితే సినిమాల పైరసీ ప్రారంభించిన మొదట్లో కొంతకాలం రవి కూకట్‌పల్లిలోనే ఉన్నాడని.. ఆ తర్వాత డబ్బులు ఎక్కువగా రావడంతో జల్సాల కోసం ఇతర దేశాలకు వెళ్లినట్లు పోలీసులు నిర్ధరించారు. కాగా, ఒక్కో కేసులో నాలుగు రోజుల చొప్పున.. మూడు కేసుల్లో 12 రోజులపాటు పోలీసులు ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకున్న విషయం తెలిసిందే.

**ప్రశ్నలు అడిగితే ఉరిమి చూశాడు**

కస్టడీలో విచారణకు రవి పూర్తిగా సహకరించలేదని తెలుస్తోంది. పోలీసుల ప్రశ్నలకు ఐబొమ్మ రవి నిర్భయంగా సమాధానం చెప్పినట్లు సమాచారం. అయితే.. అడిగిన ప్రశ్న మళ్లీ అడిగితే ఉరిమి చూసినట్లు సమాచారం. అయితే విచారణ తర్వాత రవి మీడియాతో మాట్లాడాడు. తన మీద పెట్టిన కేసులన్నీ తప్పుడువే అన్నాడు. ఏదైనా కోర్టులోనే తేల్చుకుంటానని చెప్పాడు. పైరసీ మాత్రమే కాకుండా రవిపై ఫోర్జింగ్ ఆరోపణలు కూడా వచ్చాయి. ఇటీవల ప్రహ్లాద్ పేరుపై రవి పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడు. అడిగితే అవి తన స్నేహితుడివి అని చెప్పాడు. దీంతో బెంగళూరుకు చెందిన ప్రహ్లాద్‌ను పిలిపించి.. అతడి ఎదుటే రవిని పోలీసులు ప్రశ్నలు అడిగారు. రవి తీసుకున్న పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్సు విషయం తనకేమీ తెలియదని, తన అనుమతి కూడా తీసుకోలేదని ప్రసాద్ పోలీసులకు చెప్పాడు.

# పండుగలప్పుడే డ్రగ్స్ కేసుల నమోదా?

**అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది?**

అసలు ఈగల్ టీం లీగల్ గా బాధ్యతలు నిర్వర్తిస్తోందా?
ఈగల్ టీంలో కొందరు డబ్బులకు అమ్ముడుపోయి డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు
రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్, మహా :** ''పండుగలు, నూతన సంవత్సరం వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితం అవుతున్నారే తప్ప రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరించడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తుల పేర్లు, సినీ ప్రముఖులు ఉన్నారంటూ బండి సంజయ్ బాంబు పేల్చారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులకు డ్రగ్స్ విక్రయదారులతో సంబంధాలున్నాయని తేలిందన్నారు. ఆ కుటుంబ సభ్యులు సైతం తమతో కలిసి డ్రగ్స్ తీసుకున్నారని డ్రగ్స్ కేసులో పట్టుబడి నిందితులు ఆనాడు అకున్ టీం ఎదుట వాంగ్మూలమిచ్చారని పేర్కొన్నారు. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకొస్తే తన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తు సమాధి అవుతుందని భయపడ్డ నాటి సీఎం కేసీఆర్ అకున్ సబర్వాల్ ను అర్ధాంతరంగా డ్రగ్స్ కేసు బాధ్యతల నుండి తప్పించారని తెలిపారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదికను, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారని మండిపడ్డారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీంకు అప్పగించలేదని, వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదని తెలిపారు. ఈ మేరకు బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ''ఈగల్'' టీం వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్ ను విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈగల్ టీం విచారణ తీరుపైనా ఈ సందర్భంగా బండి సంజయ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈగల్ టీంకు నిజంగా లీగల్ గా అధికారాలున్నాయా? అని ప్రశ్నించారు. ఈగల్ టీంలో సమర్ధులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు అధికారులు మాత్రం డబ్బులకు అమ్ముడుపోయి డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని తెలిపారు. ఈగల్ టీం దాడిలో పెడ్లర్ల నుండి డ్రగ్స్ కొనుగోలు చేసిన ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు. అట్లా కాకుండా డ్రగ్స్ కేసు విచారణ తేల్చకుండా తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసినంత మాత్రాన రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన సాధ్యం కానేకాదని స్పష్టం చేశారు.



## ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి

**జేఏసీ నాయకులను సత్కరించిన సబితా ఇంద్రారెడ్డి**

**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ జిహెచ్ఎంసి ప్రత్యేక జోన్ కావాలని పోరాటం చేసిన శంషాబాద్ జేఏసీ నాయకులను ప్రత్యేక జోన్ ఏర్పాటైన సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి శాలువలతో సత్కరించి పోరాటపటిమను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ జేఏసీ నాయకులను పోరాట పటిమను అంకిత భావాన్ని మెచ్చుకున్నారు, ఇదే స్ఫూర్తిని ప్రాజా సమస్యల పోరాటాలో కూడా కొనసాగించాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా జేఏసీ నాయకులు పార్టీలకు అతీతంగా కలసి కట్టుగా పని చెయ్యాలన్నారు. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జేఏసీ నాయకుల పట్టుదలను గుర్తు చేస్తూ ఇలాంటి పోరాటాలకు బిఆరెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రజలకోసం పని చేసే ఏకైక ఎజెండా తో ముందుకు వెళ్లాలని జేఏసీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులుకొన్నమొల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, మోహన్ రావు, జయసింహా, రమేష్, వర్ధన్, అర్జున్, మనీష్, విట్టలయ్య గౌడ్, నర్రాగిరి, అన్నే ప్రభువు ముదిరాజ్, శేఖర్, సాగర్, అశోక్, పరమేశ్వరి, యాదగిరి, సాయి, ఫాతిమా తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## అధికారికంగా సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరిస్తాం


**ఎమ్మార్వో రవీందర్ దత్**

**రాజేంద్రనగర్ మహా ;** హైడ్రాధికారి దౌర్జన్యాల శీర్షికకు స్పందించిన ఎమ్మార్వో రవీందర్ దత్ శంషాబాద్ మండలం చౌదర్ గూడా రెవెన్యూ పరిధిలోని 146 సర్వే నెంబర్లో గల భూమిలో నడుస్తున్న రెవెన్యూ సమస్యను ఇరువురి సమక్షంలో ఏడి సర్వే నిర్వహించి హద్దురాలు నిర్ణయిస్తామన్నారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తామని ఎమ్మార్వో రవీందర్ ద తెలిపారు.

# కొండగట్టు అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి



**కరీంనగర్ మహా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండగట్టు ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని కరీంనగర్ డిసిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. పక్క ప్రణాళిక మాస్టర్ ప్రకారం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జనవరి 3 వ తేదీన కొండగట్టు పర్యటన పురస్కరించుకొని బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లు పక్కాగా, పకడ్బందీగా చేపట్టాలని ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని సూచించారు. ప్రత్యేక రూట్ మ్యాప్ ద్వారా ప్రత్యేక పూజలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నీ కలిసి కొండగట్టు అంజన్న మీ ఆరాధ్య దైవమని ఈ దేవాలయానికి మీరు కొంత సహాయం చేయాలని కోరడంతో పాటు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి నారా లోకేష్ కు ప్రత్యేకంగా లేఖలు రాశానని తెలిపారు. దీంతోపాటు దానికి అనుగుణంగా ప్రయత్నాలు చేయడం ద్వారా కొంత ఆలస్యమైనప్పటికీ పవన్ కళ్యాణ్ స్పందించి దాదాపు 36 కోట్ల రూపాయలు కొండగట్టు ఆలయానికి మంజూరు చేయించారని తెలిపారు 100 గదుల వసతి గృహంతో పాటు మాల విరమణ మండపం కట్టిస్తామని హామీ ఇచ్చారని పనులు ప్రారంభించేందుకు ఈ నెల మూడో తేదీన పవన్ కళ్యాణ్ తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం ప్రజల పక్షాన పవన్ కళ్యాణ్, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. జనవరి 3వ తేదీన పవన్ కళ్యాణ్ తో కలిసి 100 గదుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండగట్టు అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, పూర్తిస్థాయి ప్రణాళిక తీసుకురావాలని ఆదేశించారని పేర్కొన్నారు. త్వరలోనే పక్కా ప్రణాళిక, మాస్టర్ ప్లాన్ తో ముఖ్యమంత్రిని కలుస్తామని, కొండగట్టు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అన్ని కార్యక్రమాలన చేపడతామని చెప్పారు. కొండగట్టు అభివృద్ధికి మేము ఏమో చేశామని మాట్లాడే బిఆర్ఎస్ నేతలు, ప్రజలకు ఏం చేశారో, నిరుద్యోగులకు ఏం చేశారో, రైతులకు ఏమి చేశారో ఆత్మ విమర్శ చేసుకోవాలనీ ప్రశ్నించారు. జగిత్యాల డిఎస్పి రఘుచందర్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.



## ఆరుట్లలోని తెలంగాణ అరకుపై పోలీసుల దాడి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ అరకులో అనుమతులు లేకుండా 31 సెలబ్రేషన్ చేస్తున్నాడంతో పోలీసులు దాడి చేశారు. రాష్ట్ర డిజిపి ఆదేశాలను బేఖాతలరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా 31 సెలబ్రేషన్ చేసుకోవడం జరుగుతుంది. రంగారెడ్డి జిల్లా మంచాల పోలీస్ స్టేషన్ పరిధి, ఆరుట్ల రెవెన్యూ పరిధిలోని తెలంగాణ అరకు రిసార్టులో ఎలాంటి అనుమతులు లేకుండా 31 సెలబ్రేషన్ నిర్వహిస్తుండగా, పోలీసులు రంగ ప్రవేశం చేసి సెలబ్రేషన్ భగ్నం చేశారు. అనుమతులు లేకుండా ప్రోగ్రాం నిర్వహించడంపై సీఐ మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని ఆర్గనైజర్స్ ను అదుపులోకి తీసుకున్నారు. సౌండ్ సెట్ ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ యొక్క 31 సెలబ్రేషన్ కార్యక్రమంలో దాదాపు 50 నుంచి ఉన్న మంది పాల్గొన్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ప్రోగ్రాం నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ మధు వెల్లడించారు. ఆగపల్లి గ్రామంలోని లా సెరెనా రిసార్టులో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రోగ్రాంను నిలిపివేసిన మంచాల పోలీసులు.

## 560 ఎకరాల ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు కనిపించవా..?

రెవెన్యూ అధికారులను ఘెరావ్ చేసిన గిరిజనులు
శంషాబాద్ మండలం మదనపల్లి కొత్తతండా గిరిజనుల నిరసన



**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ మండలంలో కూల్చివేతలపై రచ్చ జరుగుతోంది. పరస్పర ఫిర్యాదులతోనే కూల్చివేతలు జరుగుతున్నాయని గిరిజనులు ఆరోపించారు. సర్వే నంబర్ 50 లో కేవలం 10 ఎకరాల నిర్మాణాలను మాత్రమే కూల్చివేశారని శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తండా గిరిజనులు బుధవారం రెవెన్యూ అధికారులను ఘెరావ్ చేశారు. మదనపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 50 లో సుమారు 560 ఎకరాల్లో 70% పైగా నిర్మాణాలు చుట్టుముట్టు ప్రీ కాస్ట్ వేసి రూమ్ లను నిర్మించారు. వాటిని వదిలేసి రెవెన్యూ అధికారులు ఫిర్యాదులు వచ్చాయన్న నెపంతో కేవలం 10 ఎకరాలపైనే ఇప్పటికి ఐదు సార్లు కూల్చివేతలు చేపట్టారని రెవెన్యూ అధికారులకు కాసేపు అడ్డు తగులుతూ ఆందోళన చేపట్టారు. పోలీసుల సహాయంతో మదనపల్లి సర్వే నెంబర్ 50 లో 10 ఎకరాలో ప్రీ కాస్ట్ నిర్మాణాలను జెసిబి సహాయంతో తొలగించారు. మొత్తం 560 ఎకరాల్లో నిర్మాణాలను వదిలిపెట్టి గిరిజనులు వేసుకున్న నిర్మాణాలు మాత్రమే కూల్చి వేస్తున్నారని గిరిజనులు ఆందోళన నిర్వహించారు. పోలీసులు కలగజేసుకుని రెవెన్యూ అధికారులను అక్కడి నుంచి పంపించి వేశారు. ప్రభుత్వ భూమిని కాపాడాలన్న ఉద్దేశం అధికారులకు ఉంటే 560 ఎకరాల్లో నిర్మాణాలకు కూల్చివేసి ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానిక గిరిజనులు డిమాండ్ చేశారు.



## యువత క్రీడలపై శ్రద్ధ పెట్టాలి

**మొయినాబాద్ మహా:** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై శ్రద్ధ పెట్టాలని అజీజ్ నగర్ యువ నాయకుడు బండ్లగూడం శ్రీదర్ పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో జరుగుతున్న అజీజ్ నగర్ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) క్రికెట్ టోర్నీలో ఆయన పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి క్రీడల పోటీలను నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం వస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడాలపట్ల శ్రద్ధ పెట్టాలని సూచించారు. క్రీడాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మాణిక్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పత్రీజీ ధ్యాన మహాయాగం..

**కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్ విజయవంతం**



**ఆమనగల్లు, మహా:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని మహేశ్వర మహాపిరమిడ్ లో నిర్వహించిన పత్రీజీ ధ్యాన మహాయాగం ఘనంగా ముగిసింది. డిసెంబర్ 21 నుంచి 31 వరకు అంగరంగ వైభవంగా జరిగిన పత్రీజీ ధ్యాన మహాయాగం ముగింపు సంబరాల్లో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ సహవ్యవస్థాపకురాలు స్వర్ణమాల పత్రీ, ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ, ట్రస్ట్ సభ్యులు, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొని జ్ఞాన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వర్ణమాల పత్రీ అమ్మ మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు ఎంతో కృషి చేసి ధ్యాన మహాయాగం అత్యంత అధ్బుతంగా నిర్వహించారని కొనియాడారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేయడం అంత సులువు కాదని, ఎంతో నిబద్ధతతో, ఎంతో కృషి చేయడం వల్లనే ఇంత గొప్పగా విజయవంతం అయ్యిందని ప్రశంసించారు. అనంతరం ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పత్రీజీ ధ్యానమహాయాగం అత్యంత అధ్భుతంగా, ఎంతో ప్రశాంతంగా జరిగిందన్నారు. బ్రహ్మర్షి పత్రీజీ చైతన్యంతోనే ఇది సాధ్యమైందన్నారు. 2026 లో కొత్త ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతామని చెప్పారు. 2026 సంవత్సరాన్ని పత్రీజీ మౌన ధ్యాన మహాయాగంగా నామకరణ చేస్తున్నట్లు చెప్పారు. ట్రస్ట్ సభ్యులు సేత్ బాలకృష్ణ మాట్లాడుతూ ఇంత ప్రశాంతంగా పత్రీజీ ధ్యాన మహాయాగం జరగడం ఒక అధ్భుతమన్నారు. మిగతా యాగాలకు కూడా అందరూ ఇదేవిధంగా సహకరించాలని కోరారు. బ్రహ్మణరత్న మారం శివప్రసాద్ మాట్లాడుతూ పీఎస్ఎస్ఎం ఇంతింతై వటుండితై అన్నట్లుగా ఎదిగి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని తెలిపారు, ఈ ఏడాది పత్రీజీ ధ్యాన మహాయాగం ఎంతో సులువుగా, ప్రశాంతంగా అధ్భుతంగా జరిగిందన్నారు. అనంతరం మాట్లాడిన ఇతర ట్రస్ట్ సభ్యులు పత్రీజీ ధ్యాన మహాయాగం ఇంత అధ్భుతంగా విజయవంతం కావడానికి ప్రతి పిరమిడ్ మాస్టర్ ఎంతో సహాయసహకారాలు అందించారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. ఆతర్వాత స్వర్ణమాల పత్రీ అమ్మ కేక్ కట్ చేసి ముగింపు వేడుకల సంబరాలు జరుపుకొని కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.



## విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించాలి

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**హుజూర్ నగర్ మహా:** విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత అలాగే పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్ ప్రదర్శన ఉపయోగపడుతుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని వి వి ఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన 53 వ జిల్లా స్థాయి విద్యా, బాల వైజ్ఞానిక ప్రదర్శన2025 ముగింపు కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ బుధవారం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతక్కువ వయస్సు లోనే విద్యార్థులు సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం,గ్రీన్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీ, వినోదాత్మక గణిత నమూనా నిర్మాణం, ఆరోగ్యం పరిశుభ్రత, నీటి సంరక్షణ నిర్వహణ లలో సమస్యలు గుర్తించి నూతన ఆలోచనలతో వినూత్న పద్ధతిలో సమస్యలను పరిష్కరించటం అభినందనీయమని తెలిపారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈ చిన్నారులు ఇప్పుడే మదర్ బోర్డ్,సెన్సార్, కోతుల బేడద కొరకు పరికరాలు లను ఉపయోగించి సమస్యల పరిష్కరిస్తున్నారంటే రాబోయే 10 ఏళ్ల తర్వాత వారి నూతన ఆలోచనలతో రోబోటిక్స్ ను తయారు చేసే విధంగా ఉపాధ్యాయులు వారికి సైన్స్ అండ్ టెక్నాలజీ పై అవగాహన కల్పించాలని సూచించారు.బుధవారంతో 2025 సంవత్సరం ముగుస్తుందని 2026 నూతన సంవత్సరం విద్యార్థులకి ఉజ్వల భవిష్యత్ ఉండాలని కోరుకుంటూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు జూనియర్ విభాగం లో 121,సీనియర్ విభాగం లో 133 మంది, ఇన్స్పెయిర్ 64 మంది విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను కలెక్టర్ వీక్షించారు.ఈలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో టెక్నాలజీ పై ఆసక్తి పెరిగి, సమస్య పరిష్కార నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**



**మొయినాబాద్ మహా:** విద్యార్థి పోరాటాల వేగుచుక్కగా నిలిచిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మొయినాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావాన్ని స్మరిస్తూ.. విప్లవ వీరుడు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత విద్యార్థి ఫెడరేషన్ 1970 సంవత్సరంలో కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 'అధ్యయనం పోరాటం' నినాదంతో ప్రారంభమైందన్నారు. నేడు దేశవ్యాప్తంగా 30 లక్షల సభ్యత్వంతో అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. దేశంలో చదువుతున్న ప్రతి విద్యార్థికీ నాణ్యమైన, శాస్త్రీయమైన, ఉచిత విద్య అందాలనే లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వం విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తూ అశాస్త్రీయమైన, చరిత్రను వక్రీకరించే విద్యను ప్రవేశపెడుతోందని, తీవ్రంగా విమర్శించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడిచినా విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్రానికి పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ల, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ , ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష, కార్యదర్శులు , రేశ్వంత్,చరణ్ గౌడ్, ఉపాధ్యక్షులు ,ఎండి. ఇర్ఫాన్, చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు, ఇర్ఫాన్, మాల చందు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు


**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ప్రధానమంత్రి మహా:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. నూతన సంవత్సర సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, నేతలకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు మాజీ ప్రజాప్రతినిధులకు, నూతనంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన సర్పంచులకు, ఉప సర్పంచులకు వార్డ్ మెంబర్లకు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి చేకూరాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు.

## ఆర్యవైశ్యులందరూ రాజకీయంగా ఎదగాలి

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఆర్యవైశ్య సోదరులు వ్యాపార రంగంతో పాటు రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ మందమల్లమ్మ చౌరస్తాలోని లక్ష్మి కన్వెన్షన్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆత్మీయ సమావేశం మరియు 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్నివిధాలా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అండగా నిలుస్తుందని అన్నారు. గతంలో తాను మలక్ పేట ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఆర్ కే పురంలో అష్టలక్ష్మి దేవాలయంకు సంపూర్ణ సహకారం అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు పేదలకు అన్నదానంతో పాటు ధాన ధర్మాలు మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన కొనియాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో పోటీ చేసే ఆర్యవైశ్యులకు టికెట్ల కేటాయింపులో తనవంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులు మున్సిపల్ ,జిహెచ్ఎంసి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో పోటీచేసి విజయం సాధించాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య మహాసభ అండగా ఉంటుందని అన్నారు. పార్టీలకు అతీతంగా ఏ పార్టీ నుండి పోటీ చేసిన వారికి ఆర్యవైశ్య మహాసభ అండగా ఉంటుందన్నారు టికెట్ కోసం ప్రయత్నించేవారు సమాచారమిస్తే తాను వారికి సహకరిస్తానని ఏ పార్టీ నుండైనా వారికి టికెట్టు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్ ఇది న్యాయమేనా

**మున్సిపాలిటీ స్పందించాలని కోరుతున్న ఏఈ వినోద్**



**షాద్ నగర్, మహా:** తమ కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా ఉంచుకున్న మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది ఇతర కార్యాలయాల ఇబ్బందిని మాత్రం పట్టించుకోవడం లేదు. దీనితో ఎక్కడెక్కడ నుంచో కాలువలా వస్తున్న మురుగు నేరుగా వచ్చి షాద్ నగర్ పరిగి రోడ్డులో గల విద్యుత్ శాఖ కార్యాలయంలోకి చేరుతుంది. ఇక్కడ అడుగు పెట్టిన దుర్గంధమయమైన పరిస్థితులు ఉండడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు దుర్గంధాన్ని భరించలేక సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. కార్యాలయంలోకి అడుగుపెట్టి చీదరింపు కొడుతున్న వినియోగదారులు మున్సిపల్ కమిషనర్ గారు ఇది న్యాయమేనా అంటూ నిలదీస్తున్నారు. సమీపంలో కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పైకాలనీల నుంచి మురుగు వరదలా వచ్చి ఈ కార్యాలయంలోకి చేరుతుంది. దీనితో కార్యాలయం అంతా దుర్గంధమయంగా మారుతుంది. కాలువల వ్యవస్థ పై మున్సిపాలిటీ శ్రద్ధ చూపక పోవడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని విద్యుత్ శాఖ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఈ సమస్య నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు. ఈ వ్యవహారం పై పట్టణ ఏఈ వినోద్ మీడియాతో మాట్లాడుతూ దుర్గంధం ఏమైనా ఈ ప్రాంతంలో కనీసం ఉద్యోగం చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలు సందర్భాల్లో మున్సిపల్ కమిషనర్ అదే విధంగా ఇతర కార్యాలయ సిబ్బందికి ఎన్నిసార్లు తమ ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తమ సమస్య పరిష్కారం కావడంలేదని దీంతో ఇప్పుడు కార్యాలయం మొత్తం దుర్గంధమయమై ఎక్కడ నీరు అక్కడ నిలిచిపోయిందని ఆయన ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. తాము మున్సిపాలిటీకి సంబంధించిన అనేక విద్యుత్ కు సంబంధించిన పనులు చేస్తున్నామని ఎంత సహకరిస్తున్నామని కానీ తమకు మాత్రం ఏ మాత్రం వారు సహకరించడం లేదని ఏ ఈ వినోద్ ఆందోళన వ్యక్తం చేశారు.

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | గురువారం, తిరుపతి | 01-01-2026



# నయన్ చేతిలో గన్..
# లుక్ అదిరింది!

యశ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'టాక్సిక్'. మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నుంచి తాజాగా నయనతార ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. ఒక భారీ క్యాసినో బ్యాక్‌డ్రాప్‌లో.. మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకొని పవర్‌ఫుల్ లుక్స్‌తో నయన్ ఎంతో స్టైలిష్‌గా కనిపించారు. ఆమె హావభావాలు సినిమాలోని ఇంటెన్సిటీని, భారీతనాన్ని తెలియజేస్తున్నాయి. ఈ పాత్ర గురించి డైరెక్టర్ గీతు మోహన్ దాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'టాక్సిక్'లో నయనతార సరికొత్త నటనా ప్రతిభను చూస్తారు. షూటింగ్ జరుగుతున్న కొద్దీ గంగ పాత్ర ఆత్మకు, నయనతార వ్యక్తిత్వానికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని నేను గమనించాను' అని ఆమె అన్నారు. ఈ చిత్రంలో నయనతారతో కలిపి మొత్తం ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. ఇప్పటికే కియరా అద్వానీ, హ్యుమా ఖురేషీకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. కియారా..నదియా పాత్రలో కనిపించగా, ఖురేషీ ఎలిజబెత్ పాత్రలో అలరించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.




# దిమ్మ దిరిగేలా
# స్పిరిట్ ఫస్ట్ లుక్

సందీప్ రెడ్డి వంగా, ప్రభాస్ కాంబోలో వస్తున్న మూవీ స్పిరిట్.. ఈ పాన్ ఇండియా మూవీపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి... జనవరి 1 రాత్రి 12 గంటలకు ఎక్స్ వేదికగా డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వైల్డ్ లుక్‌లో ఉన్న ప్రభాస్‌ను చూసి ఫ్యాన్స్ మతిపోతుంది.. టీ సిరీస్, భద్రకాళీ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో రూపొందుతుంది. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈచిత్రంలో త్రిప్తి దిమ్రీ, ప్రకాష్ రాజ్, వివేక్ ఒబెరాయ్ మరియు కాంచన లాంటి సీనియర్ నటులు ఉన్నారు.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com.
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034